

స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

## కొనసాగుతున్న పెద్ద జాతర

### భారీగా తరలివచ్చిన భక్తులు

వికారాబాద్, డిసెంబర్ 4 : వికారాబాద్ సమీపంలో అనంతపద్మనాభస్వామి ఆలయ కార్తిక మాసం పెద్ద జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయానికి భక్తులు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు భక్తులు దీపాలు వెలిగించారు. భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆవరణలో భక్తులు సేద తీరారు. ఆహ్లాదకరమైన అటవీ ప్రాంతంలో భక్తులు సరదాగా గడిపారు. జాతరలో మిఠాయి, ఆట వస్తువులు కొనుగోలు చేశారు. భక్తులకు ఆలయ అధికారులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



ఆలయ పరిసరాల్లో సేద తీరుతున్న భక్తులు

# నేటి నుంచి జాతర

### వారం రోజులపాటు కొనసాగనున్న ధారూరు మెథడిస్ట్ ఇండియా ఉత్సవాలు

ధారూరు, డిసెంబర్ 4 : నేటి నుంచి వారం రోజులపాటు ధారూరు మెథడిస్ట్ ఇండియా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు జాతర ఉత్సవ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధారూరు మండలంలో గత 101 ఏండ్లుగా క్రిస్టియన్ మెథడిస్ట్ జాతర జరుగుతున్న. ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో ఉత్సవాలకు పెద్దఎత్తున యాత్రికులు లక్షలాదిగా తరలివస్తున్నారు. తెలంగాణలో ఎన్నికలు ఉన్నందున నవంబర్ నుంచి డిసెంబర్‌కు ఉత్సవాలను మార్చారు. ధారూరు మండల పరిధిలోని స్టేషన్ ధారూరు, దోర్నాల్ గ్రామాల మధ్య గల కాగ్నా నది ఒడ్డున జరిగే ఉత్సవాలకు తెలంగాణ నుంచే కాక దక్షిణాది రాష్ట్రాల నుంచి క్రైస్తవులు పెద్ద ఎత్తున తరలివస్తారని పేర్కొన్నారు.





జాతర ప్రాంగణం, ప్రత్యేక ప్రార్థనలు చేసే ఇప్పచెట్టు



### ఎమ్మెల్యే సబితారెడ్డికి

# కేటీఆర్ అభినందనలు

రంగారెడ్డి, నవంబరు 4 (నమస్తే తెలంగాణ) : ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సందర్భంగా సబితారెడ్డిని కేటీఆర్ అభినందించారు. యువ నేత కార్తీక్‌రెడ్డితోపాటు మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేటీఆర్‌ను కలిశారు.

### కేటీఆర్‌ను కలిసిన వడ్ల నందు



వికారాబాద్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ సీనియర్ నాయకుడు వడ్ల నందు మర్యాదపూర్వకంగా కలిశారు.



ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, సహకార బ్యాంక్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ సువర్ణ రాంరెడ్డి తదితరులు



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న డబిల్‌గూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మహమ్మద్ దావూద్, మైనార్టీ నాయకులు



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అకాన్‌పల్లి గ్రామ సర్పంచ్ ముక్కెర యాదయ్య తదితరులు

# జవాబుదారీగా పనిచేస్తా..

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, డిసెంబర్ 5 : ప్రజలకు జవాబుదారీతనంగా పని చేస్తానని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో నియోజకవర్గం మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ దావూద్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించారని. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల మాటలను నమ్మలేదని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని స్పష్టమైందని చెప్పారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ అలీ, మినాజ్ పటేల్, ఆజం, ఇస్తేకార్, నెహ్రూ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

మహేశ్వరం, డిసెంబర్ 4 : మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డిని చేవెళ్ల ఎంపీ జి.రంజిత్‌రెడ్డితో పాటు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు సోమవారం నగరంలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సహకార బ్యాంక్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ముక్కెర యాదయ్య నాయకులు మంత్రి రాజేశ్, ఏకుల రాములు, ధార జంగయ్య, తొంట రవీందర్, బాలకృష్ణ, కరుణాకర్, సంతోష్, వీరేందర్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.